కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 15 : కూకట్‌పల్లి(కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో బుధవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 18, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 65, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలుగడ్డ 28, కీర 18, దోసకాయ 15, సొరకాయ 11, పొట్లకాయ (1) 15, కందగడ్డ 70, ఉల్లిపొరక 65, ఉల్లిగడ్డ 22, చింతకాయ --, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 7 నుంచి 8, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 23, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1) 4 నుంచి 5, పచ్చి బఠాని-, బొప్పాయి 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 180, వెల్లుల్లి 240, చింతపండు 120, పండుమిర్చి 80 రూపాయలుగా ఉన్నాయి. ఈ ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

18 నుంచి ఆలయ వార్షికోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 15 : కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో ఉన్న ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్మాణ దాత, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈనెల 18 నుంచి కాశీ పండితుల పర్యవేక్షణలో మూడ్రోజులపాటు వేడుకలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతులను సందర్శించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

నివేదిత గెలుపు ఖాయం

మారేడ్‌పల్లి, మే 15 : కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదిత గెలుపు ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు,ఉద్యమకారుడు రావుల సతీశ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రసాభాసగా 'నిజాంపేట్' సమావేశం

• మున్సిపల్ కార్పొరేషన్ సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

దుండిగల్,మే15 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సర్వసభ్య సమావేశం ఎలా? నిర్వహిస్తారంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు పోడియం వద్ద నిరసనకు దిగి సమావేశాన్ని బహిష్కరించారు. అభివృద్ధి పనులకు నిధులు అడిగితే బడ్జెట్ లేదని దాట వేస్తున్న మేయర్ ఏ ఉద్దేశంతో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారంటూ? వారు ప్రశ్నించారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33 డివిజన్ల పరిధిలోని సాధారణ పనులు రోడ్లు, డ్రైనేజీ నిర్వహణ, చెత్తసేకరణ వంటి సమస్య పై చర్చించి బిల్లులను ఆమోదించారు. అంతకుముందు బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశాన్ని బహిష్కరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, హార్టికల్చర్, ఎలక్ట్రికల్, ఇతర ముఖ్య విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశాన్ని బహిష్కరించిన డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు

సమావేశంలో పాల్గొన్న మేయర్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు

ఎమ్మెల్యే గాంధీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మాదాపూర్, మే 15: పార్లమెంట్ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కలిశారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అనంతరం ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తా..

• ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్

శంశీగూడ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

కేపీహెచ్‌బీ కాలనీ, మే 15 : శంశీగూడలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ అన్నారు. బుధవారం శంశగూడకు చెందిన ముఖ్య నాయకులు కార్పొరేటర్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, శ్మశానవాటిక సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరయ్యాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. కాలనీలు, బస్తీల్లో ప్రజా సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌నాయక్, గోపాల్, సురేందర్, లింగం, శ్రీనివాస్, సుధాకర్, నర్సింగరావు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

• హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 15 : హైదర్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ.. అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రామ్‌నరేశ్‌నగర్ 2,3,4,5 రోడ్లలో యూజీడీ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వర్షాకాలం వరకల్లా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నక్క శ్రీనివాస్, సత్యనారాయణ, రాజిరెడ్డి, రవి, చంద్రయ్య, రాఘవేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, నరేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఎల్లస్వామి, పీరయ్య, నాగార్జునరెడ్డి, బ్రహ్మయ్య, చంద్రారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీశైలం, రాంచందర్, బాలాకృష్ణ, నరేశ్‌తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

రాంనరేశ్‌నగర్‌లో యూజీడీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

పద్మారావుగౌడ్ గెలుపు ఖాయం

కాచిగూడ, మే 15 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండికోట జనార్దన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, కిషన్‌రెడ్డిని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పేద, బడుగు, బలహీన వర్గాల వారికోసం చేపట్టిన సంక్షేమ పథకాలే పద్మారావుగౌడ్ గెలుపునకు దోహదపడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్‌కు సికింద్రాబాద్ పార్లమెంట్ పీఠం దక్కుతుందని బస్తీ, కాలనీ ప్రజలు ధీమా వ్యక్తం చేశారన్నారు. సమస్యలను పరిష్కరించడంలో పద్మారావుగౌడ్ సఫలమయ్యాడన్నారు.

కవాడిగూడ : సికింద్రాబాద్ ఎంపీగా తీగుళ్ల పద్మారావుగౌడ్ విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ నగర యువజన విభాగం నాయకుడు రవీంద్ర కోకధీమా వ్యక్తం చేశారు. బుధవారం భోలక్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం అభివృద్ధి పద్మారావు గౌడ్‌తోనే సాధ్యమన్నారు. పద్మారావు గౌడ్ యాభై వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రాజేశ్, భూతములు ఆంజనేయులు, రాజమౌళి గౌడ్, వినయ్, కిరణ్, చంద్రకాంత్‌చ శ్యామ్ గాడే, భరత్ పాల్గొన్నారు.

అలరించిన.. సినీ సంగీత విభావరి

ముషీరాబాద్, మే 15: కళానిలయం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. కె. బాపిరాజు ఆధ్వర్యంలో గాయకులు రేవతి, శ్రీమణి, శివరామకృష్ణ, అరుణ్, రుక్మిణి, సీతారామరావు, రాధాకృష్ణ, సీతారత్నం, సుబ్బిరెడ్డి, వెంకటేశ్వర్ అలపించిన మధుర గీతాలు రంజింపచేశాయి. కార్యక్రమానికి పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సామాజిక, ఆధ్యాత్మికవేత్త చిక్కా దేవదాసుకు సహస్ర సేవాధురీణ బిరుదు ప్ర దానం చేశారు. కార్యక్రమంలో డీసీపీ సుం కర సత్యనారాయణ, చిక్కా రామదాసు, చిం ది బద్రీనాథ్, వసంత రాయులు, రాజు నేత, లక్ష్మి, నరేందర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

చిక్కా దేవదాసుకు పురస్కారాన్ని అందజేస్తున్న పద్మశ్రీ కే.ఇనాక్

వాహనాలకు.. నంబర్ ప్లేట్ తప్పనిసరి

చిక్కడపల్లి, మే 15 : వాహనాలకు నంబర్ ప్లేట్ ఉండాలని, లేకుంటే వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని చిక్కడపల్లి సీఐ సీతయ్య అన్నారు. బుధశారం సీఐ ఆధ్వర్యంలో నంబర్ ప్లేట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. అడ్మిన్ ఎస్సై నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

'సద్గురు' విద్యార్థులకు ఉగాది పురస్కారాలు

పురస్కారాలు అందుకున్న సద్గురు ఆర్ట్స్ స్కూల్ విద్యార్థులు

దుండిగల్, మే 15 : గత 56 ఏండ్లుగా ఎందరో కళాకారులను ప్రోత్సహిస్తున్న రసమయి సంస్థ త్యాగరాయ గాన సభలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులకు చిత్రలేఖనంలో ఉగాది పురస్కారాలు అందజేసింది. 7వ తరగతి విద్యార్థి యలమర్తి పూజ్యంత్, 4వ తరగతి విద్యార్థి ప్రవ్యఆదిత్రి రెడ్డి కానాల, 8వ తరగతి విద్యార్థి సీహెచ్ ఇషిత్, 5వ తరగతి విద్యార్థి జి.కృతికాన్స్‌కు హైకోర్టు విశ్రాంత జడ్జి బి.చంద్రకుమార్, ప్రముఖ కూచిపూడి నాట్య గురువు ఎస్పీ భారతి,రసమయి సంస్థ అధ్యక్షుడు ఎంకే రాము పురస్కారాలను అందజేశారని స్కూల్ వ్యవస్థాపక డైరెక్టర్ సత్యవోలు రాంబాబు తెలిపారు. తమ పిల్లలు అవార్డ్స్ అందుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులను సత్యవోలు రాంబాబు, సత్యవోలు పూజిత అభినందించారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

గాగిల్లాపూర్‌లో అధికారులు పాక్షికంగా కూల్చివేసిన భవనం

దుండిగల్, మే 15 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై బుధవారం అధికారులు కొరఢా ఝుళిపించారు. అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలు, సెల్లార్‌లను బ్రేకర్లు, జేసీబీలతో కూల్చివేస్తున్నారు. వరుసగా ఎన్నికలు రావడంతో ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో కొందరు నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా భవనాలను నిర్మిస్తున్నట్లు ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు బుధవారం చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్, డీ.పోచంపల్లి, మల్లంపేట్ తదితర వార్డుల్లో అక్రమ నిర్మాణాలను పాక్షికంగా కూల్చివేశారు. కూల్చివేతల్లో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహిస్తా..

డీవీ రామకృష్ణను అభినందిస్తున్న సంఘ్ ప్రతినిధులు

అమీర్‌పేట్, మే 15: రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ పేరు ప్రతిష్ఠలు పెంచేలా తన వంతు కృషి చేస్తానని డీవీ. రామకృష్ణ అన్నా రు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ సికింద్రాబాద్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా డీవీ రామకృష్ణను ఎన్నుకున్నారు. బుధవారం జరిగిన సౌత్ సెంట్ర ల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ 226వ వర్కిం గ్ కమిటీ సమావేశంలో ఎన్ఎఫ్ఐఆర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య నేతృత్వంలో సికింద్రాబాద్ లోకో రన్నింగ్ స్టాఫ్ బ్రాంచ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తనకు సంఘ్ సికింద్రాబాద్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై డి.వి.రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. పలువురు సంఘ్ ప్రతినిధులు డి.వి.రామకృష్ణను ఘనంగా సన్మానించారు. భరణి భానుప్రసాద్, ప్రభురాజుకు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

చర్లపల్లి, మే 15: ప్లాస్టిక్ రంగంలోని శిక్షణ తరగతులను విద్యార్థులు, యువ త సద్వినియోగం చేసుకోవాలని రామగుండం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండ పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(సీపెట్)లో ఎన్టీపీసీ సహకారంతో నిర్వహించిన ఆరు నెలల శిక్షణ తరగతులను ఆయన సీపెట్ హెడ్, చీఫ్ మేనేజర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యుగంలో ప్లాస్టిక్ రంగం కోర్సులకు అధిక డిమాండ్ ఉందని, సీపెట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గతంలో ఎన్టీపీసీ సహకారంతో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించామని ఆయన గుర్తు చేశారు. సీపెట్ చీఫ్ మేనేజర్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సీపెట్‌లో నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.అనంతరం గతంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ హెడ్, హెచ్ఆర్ విజయ్‌కుమార్ సిక్దార్, ఎన్టీపీసీ అధికారులు యోగేంధర్‌రావు, సుందర్, సీపెట్ అధికారులు అంజనేయశర్మ, శ్రీకార్, మణికందన్, గోవింద్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మాదాపూర్, మే 15: మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం... మాదాపూర్ లోని శిల్పారామం వద్ద ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి పడి ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వ్యక్తిని పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. కాగా మృతుడు 5.4 అడుగుల ఎత్తు, ఫెయిర్ కలర్, రింగుల జట్టు, చాక్లెట్ రంగు జాకెట్, బనియన్, నీలం రంగు జీన్స్ వేసుకున్నట్లు తెలిపారు. మృతుడు భిక్షాటన చేసే వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9890617182, 87112 56698 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

నర్సుల సేవలు వెలకట్టలేనివి..

• డాక్టర్ మధుసూదన్

శేరిలింగంపల్లి, మే 15 : సమాజంలో నర్సుల సేవలు వెలకట్టలేనివని రంగారెడ్డి జిల్లా దవాఖాన డాక్టర్ మధుసూదన్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో శేరిలింగంపల్లిలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో సేవలందిస్తున్న ఉత్తమ నర్సులను ఘనంగా సన్మానించారు. డాక్టర్ మధుసూదన్ ముఖ్యఅతిథిగా హాజరై ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, రోగులకు నర్సులు అందించే సేవలు కీలకమైనవని అన్నారు. నైటింగేల్ సేవలను ఆదర్శంగా తీసుకొని నర్సులు మరిన్ని సేవలందించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామిమాధవ్, నర్సులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో ఉత్తమ సేవలందించిన నర్సులను సన్మానిస్తున్న డాక్టర్ మధుసూదన్, తదితరులు

బడీడు పిల్లలను బడికే పంపాలి

• డిప్యూటీ డీఈఓ బాలూ నాయక్

మారేడ్‌పల్లి, మే 15: మోండా డివిజన్ రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను బుధవారం మారేడ్‌పల్లి జోన్ డిప్యూటీ డీఈఓ బాలూనాయక్, డిప్యూటీ ఐఓఎస్ మధన్‌మోహన్‌లతో కలిసి స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక సందర్శించారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్ తదితర సమస్యలను బస్తీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూ డీఈఓ బాలునాయక్ మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా బడి ఈడు పిల్లలందరిని బడికి పంపించాలని, పిల్లలను పనికి పంపవద్దని సూచించారు. బస్తీలో ఉన్న విద్యార్థులందరూ పాఠశాలకు వచ్చేలా బస్తీవాసులు, పాఠశాల కమిటీ సభ్యులు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బస్తీ వాసులు లక్ష్మి, కోటమ్మ, చిన్న వీరయ్య,రాజయ్య పాల్గొన్నారు.

మారేడ్‌పల్లి అంబేద్కర్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకుంటున్న డిప్యూటీ డీఈఓ బాలూనాయక్, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, తదితరులు

ప్రజా క్షేత్రంలోకి విద్యుత్‌శాఖ అధికారులు

శామీర్‌పేట, మే 15: విద్యుత్ సరఫరాలో సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణలో విద్యుత్ అధికారులు ప్రజాక్షేత్రానికి వచ్చారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ ఎస్సీ కాలనీ, నాగిశెట్టిపల్లిలోని తండా, దేవరయాంజాల్‌లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో బుధవారం పర్యటించారు. విద్యుత్ సరఫరా, సమస్యల పరిష్కారంపై నేరుగా ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఎస్ఈ డీ.శ్రీరామ్‌మోహన్ మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యుత్ సరఫరా, సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. గ్రామాల్లో పర్యటించి నేరుగా వేసవిలో విద్యుత్ సరఫరా, గృహజ్యోతి అమలు, ఈదురుగాలులు, వడగండ్ల వర్షాలతో సమస్యలు ఎదురైనప్పుడే ఫోన్ చూస్తే స్పందిస్తున్నారా? లేదా? సమస్య పరిష్కారం అవుతుందా? అన్న విషయాలను అడిగి తెలుసుకొన్నారు. డీఈ శ్రీనాథ్‌రెడ్డి, ఏడీఈ ఎంవీ రమణారెడ్డి, ఏఈలు శ్రీనివాస్ గౌడ్, రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాపై మజీద్‌పూర్ ఎస్సీ కాలనీలో మహిళను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్ఈ శ్రీరామ్‌మోహన్

బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

కాచిగూడ,మే 15 : బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ కోరారు. బుధవారం నింబోలిఅడ్డాలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్లకు పాలక మండళ్లను నియమించి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ కులాల ఫెడరేషన్ల నియమ, నిబంధనలను మార్చాలని పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, సబ్సిడీ రుణాలకు నిధులు కేటాయించాలని కోరారు. ఆయన వెంట ప్రశాంత్ నిమ్‌కార్, పులిజాల కృష్ణ, తదితరుల ఉన్నారు.

HIGH COURT FOR THE STATE OF TELANGANA :: AT, HYDERABAD
I.A.No. 2 of 2024
IN
W.P.No.14281of2023

Between:
1. Smt. Malika Jehan Begum @ Maleka Jahen Begum (died) Per LRs
...Petitioner No.1/ Original Writ Petitioner
2. Nawab Mohammed Waheeduddin, S/o. Late Mohammed Mohiuddin, Aged about 67years, Occ: Business, R/o. H.No.11-5-152/D, Red Hills, Khairtabad, Hyderabad-500 004
3. Smt. Shaila Begum W/o. Late Mohd. Fareeduddin, aged about 62 years, Occ: Household, R/o. H.No. 12-2-338/3, Muradnagar, Asifnagar, Hyderabad- 500028.
4. Nawab Mohammed Naseeruddin, S/o. Late-Mohd. Fareeduddin, Aged about 40 years, Occ: Business, R/o. H.No.8-1-402/871, Gulshan Colony, ToliChowki, Golconda Hyderabad- 500008
5. Janaba Nuzhath Jehan, D/o Late Nawab Mohd. Fareeduddin, Aged about 36 years, Occ. Household, R/o H.No. 12-2-338/3, Muradnagar, Asifnagar, Hyderabad- 500028
6. Nawab Mohammed Najamuddin, S/o LateMohd. Fareeduddin, Aged about 33 years Occ. Business, Rio H.No. 8-1-40/A/127, Samatha Colony, Shaikpet, Hyderabad- 500008.
7. Janaba Sayeed unnisa Begum D/o Late Malika Jehan Begum, aged about 64 years, Occ. Household, R/o H.No.20-4-973/10A, Shah Gunj Chowk, Charminar, Hyderabad- 500002.
..Petitioner No.2 to 7/ Petitioner No.2 to 7 (PetitionersNo.2 to7 brought on record as per the orders in I.A.No.lof 2024 dated 22.03.2024)
And
1. B.Mahesh,S/o. B.Prakash, Aged about 42 years, Occupation: Business, R/o H.No.1-6-20,Musheerabad, Hyderabad-500020.
2. B. Naresh,S/o. B.Prakash, Aged about 40 years, Occupation: Business, R/o: H.No.1-6-20, Musheerabad, Hyderabad-500020.
...Respondent No.8&9

The above Writ Petition came up for hearing on 01.05.2024 before the Hon'ble High Court for the State of Telangana. The Hon'ble High Court while admitting Notice before admission, was pleased to permit counsel for the petitioners to take out notices by the way of paper publication to you and further directed the matter to post on 12.06.2024 for hearing.
Hence, you may please to take notice in the above Writ Petition as the said case will come up for hearing on 12.06.2024 before the Hon'ble High Court. You may appear either in person or through your Counsel, as and when the above matter is listed. Otherwise, the matter will be heard and decided in your absence ex-parte.
(BY ORDER OF THE HIGH COURT OF STATE OF TELANGANA)
Sd/- **SEELAM SUDEEPTHI**, Advocate
COUNSEL FOR THE PETITIONER
Plot No. 332-B, Phase-III, Road No.82. Jubilee Hills, Hyderabad-500033, Phone: 8978652415